# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 347 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 4-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్,
రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

-మిగతా 2 లో




## బీసీ కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

- తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
- బిసి గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

కరీంనగర్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి

-మిగతా 2 లో





మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్



## తెలంగాణలో కులగణన చేసి చూపాం..

### దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది

- నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా

-మిగతా 2 లో



## ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

- భారత్ రూపాయి మరింతగా పతనం
- డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక

న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటివల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత

-మిగతా 2 లో



## బీజేపీ జిల్లాల అధ్యక్షుల నియామకం

- ఏడుగురు రెడ్డీలకు చాన్స్
- 15 మంది బీసీలకు అవకాశం
- వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు
- ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్
- ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్

హైదరాబాద్,
బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక

-మిగతా 2 లో



## ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం

### కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

- అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- తప్పుడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే
- వివరాలకు వచ్చిన అధికారులుపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,
రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని

-మిగతా 2 లో

## నేడు అసెంబ్లీ ప్రత్యేక్ష సమావేశం

- ఎస్సీవర్గీకరణ, బీసి రిజర్వేషన్లపై చర్చ
- ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
- అసెంబ్లీకి కేసీఆర్ రావాలన్న మంత్రి పొన్నం



హైదరాబాద్,
ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు ం

-మిగతా 2 లో

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పిలుపు
- కేటీఆర్ పిటిషన్‌ను 10 వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన

-మిగతా 2 లో



# బీసీ కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

(మొదటి తరువాయి)

15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

(మొదటి తరువాయి)

ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడి పోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అసవరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉండి, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

(మొదటి తరువాయి)

ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం

(మొదటి తరువాయి)

చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడించలేదని చెప్పారు.

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

(మొదటి తరువాయి)

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థీయరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

## ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

(మొదటి తరువాయి)

స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి.

## బీజేపీ జిల్లాల అధ్యక్షుల నియామకం

(మొదటి తరువాయి)

త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్టిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు. జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్ పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.

## నేడు అసెంబ్లీ ప్రత్యేక్ష సమావేశం

(మొదటి తరువాయి)

అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## తెలుగు పంచాంగం 4 /2/2025,మంగళవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:51
సూర్యాస్తమయం: సాయంత్రం 6:09
తిథి:
శుక్ల పక్ష సప్తమి: ఫిబ్రవరి 4 ఉదయం 4:37 నుండి ఫిబ్రవరి 5 ఉదయం 2:31 వరకు
నక్షత్రం:
అశ్విని: ఫిబ్రవరి 3 రాత్రి 11:16 నుండి ఫిబ్రవరి 4 రాత్రి 9:49 వరకు
భరణి: ఫిబ్రవరి 4 రాత్రి 9:49 నుండి ఫిబ్రవరి 5 రాత్రి 8:33 వరకు
అమృతకాలం:
మధ్యాహ్నం 3:03 నుండి 4:33 వరకు
అభిజిత్ ముహూర్తం:
మధ్యాహ్నం 12:07 నుండి 12:52 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 3:19 నుండి సాయంత్రం 4:44 వరకు
యమగండం: ఉదయం 9:40 నుండి 11:05 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 9:06 నుండి 9:51 వరకు, రాత్రి 11:13 నుండి 12:04 వరకు
వర్జ్యం: సాయంత్రం 6:55 నుండి 8:25 వరకు
ఈ సమయాలను అనుసరించి, మీ కార్యాలను ప్లాన్ చేసుకోగలరు. శుభదినం!

# మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానవ మనుగడకు మంచినీరు ప్రధాన ఆధారం అని, అలాంటి త్రాగునీటిని ఇంటింటికీ అందించడం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతోనే సాధ్యం అవుతుందని కే.ఎన్.ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. సోమవారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిత విజయ్, కే.ఎన్.ఆర్. యువసేన విజయ్ రాథోడ్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వినోద్, ఏ.ఈ. శరత్, కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.
ట్యాంకు నిర్మాణం 10,000 లీటర్ల సామర్థ్యంతో 7 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్నారు. ఈ అదనపు మినీ ట్యాంకు నిర్మాణం కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఎమ్మెల్యే కసిరెడ్డిని అడగడం వల్లే ఈ అదనపు వాటర్ ట్యాంకు మంజూరు అయ్యిందని, మేడిగడ్డ తాండ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పరమేష్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, రాంజ్యా, గేమ్యా, పాండు, మాల్యా, శ్యామ్, కిషన్, దేశ్యా, రాజు, లాలు, సిద్ధు, నరేష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నగర్ ఫేజ్-3 రోడ్ పనులు పూర్తి చేయాలి





**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదిత్య నగర్ ఫేజ్-3, గుర్రంగూడ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్ణంగా ఉన్న కారణంగా, స్థానికులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. నాలుగు నెలలుగా నిలిచిపోయిన ఈ రోడ్ నిర్మాణం, కాలనీవాసులకు ప్రయాణంలో ఇబ్బందులు, అధిక మట్టి మరియు చెత్తతో నివాస పరిస్థితులను క్షీణించడంలో దోహదపడుతోంది ఈ సమస్యను పట్టించుకోవడంలో నగర పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా, కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సరిగ్గా నిర్మించని రోడ్డు వల్ల ప్రజలు ప్రయాణించే సమయంలో నిత్య ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని, ప్రస్తుత పరిస్థితిని మార్చాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. 'రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండడం, మా సముదాయం జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తోంది. మేము కమీషనర్ కార్యాలయ పరిధిలో ఉండడం వల్ల ఈ సమస్యపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాము" అని మాచార్ల ఈదయ్య తెలిపారు. ఆదిత్య నగర్ ఫేజ్-3 కాలనీలో నివాసుల బాధలను తీర్చడానికి, ఈ రోడ్డు పనులను పూర్తిచేయడం అత్యవసరం. ఇదే సమయంలో, ఈ ప్రాంత అభివృద్ధి కోసం సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా, ఆదిత్య నగర్ ఫేజ్-3 అధ్యక్షుడు పగిడోజు ప్రవీణ్ మాట్లాడుతూ, "కాలనీలో రోడ్డు నిర్మాణం పూర్తిచేయడం, మా ప్రాంత అభివృద్ధికి ప్రధానమైన అంశం. మీరు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ లేఖ ద్వారా, బడంగ్ పేట్ నగర పంచాయితీ కమీషనర్ ను తక్షణ చర్యలు తీసుకోవాలని నివాసులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల్లో కలవరం

– షేక్ ఇస్మాయిల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలలు, ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు సమయానికి అందాయి. కానీ ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సమయానికి అందడం లేదని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.
రేవంత్ రెడ్డి పాలనలో రోజువారీ కార్యకలాపాలకు మినహా పెద్ద కార్యక్రమాలు అమలు చేయడానికి సరిపడా నిధులు లేవని, అప్పులు పెరుగుతున్న దానికి తగ్గట్టు పనులు చేయకపోగా ఆదాయం సృష్టించే మార్గాలు అన్వేషించడం లేదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, మున్ముందు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితులు రాబోతున్నాయని వారు అన్నారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం తెలంగాణను కైలాసంలో పెద్దపాము మింగినట్లు తయారయిందని, రైతులకు పూర్తిగా రుణమాఫీ కాలేదని, మరోవైపు రైతు భరోసా ఇస్తారో లేదో తెలియదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి అమలు కావడం లేదని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆదాయం ప్రతి సంవత్సరం పెరిగిపోతే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తగ్గిపోతుందని వారు విమర్శించారు.

## బీజేపీ-బీఆర్ఎస్ ఒప్పందంపై నాగర్ కర్నూల్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపణలు



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీజేపీ-బీఆర్ఎస్ లోపాయిక ఒప్పందం చేసుకున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలు ఇచ్చిన రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడం విచారకరమని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు నోరు మెదపకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు.

## యాకుబ్ కు మెరుగైన వైద్యం అందించాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉగ్గంపల్లి మంచ్య తండాకు చెందిన యాకుబ్ నిన్న క్రిమి సంహారక మందు తాగి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి వారిలో మనోధైర్యన్ని నింపిన భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ ఈ సందర్భంగా కవితమ్మ వైద్యులతో మాట్లాడి యాకుబ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.ఏదైనా అత్యవసరం అయితే మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తరలించి చికిత్స అందేలా చూస్తానని యాకుబ్ కుటుంబ సబ్యులకు అభయాన్ని ఇచ్చారు యాకుబ్ ఆరోగ్య పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం అందిచాలని వైద్యులను కోరారు..

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



**ఆమనగల్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రన్ పల్లి పెద్ద తండా, చిన్న తండా, శ్రీరాంనగర్ తండా కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున ఆమనగల్ జడ్పిటిసి అనురాధ పత్రిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, "బీఆర్ఎస్ పార్టీ గిరిజనులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్దిన ఘనత కేసీఆర్‌ది" అని వివరించారు. ఆమనగల్ పట్టణంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో సేవాలాల్ గిరిజన భవనం నిర్మించిన ఘనత కేసీఆర్‌కి దక్కిందని, అలాగే హైదరాబాద్ బంజారాహిల్స్‌లో రెండు ఎకరాల్లో సేవాలాల్ విగ్రహాలు మరియు సేవాలాల్ భవనం నిర్మించిన ఘనత కూడా కేసీఆర్‌కి దక్కిందని జైపాల్ యాదవ్ తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం గిరిజన తండాలలో ప్రారంభించబడిందని, బీఆర్ఎస్ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా మేము రక్షించుకుంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పద్య నాయక్, చుక్క నిరంజన్ గౌడ్, ఎంగిలి రఘు, బాలస్వామి, వెంకటేష్, గణేష్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ కుమార్, మాజీ సర్పంచ్ సోనా, శీను నాయక్, హిమ్లా నాయక్, జటవత్ కుమార్, పంతు, నిరంజన్, జైపాల్, శ్రీకాంత్, శ్రీను, గోపాల్, మల్లేష్, సోమ్లా, లస్కర్, రవి, రాము, సందీప్, దేశ, విజయ, జ్యోతి, కవిత, శాలి, శాంతి, లక్ష్మి, రజిత, సక్రి, రాజు, రామచందర్, బాల్య, జగన్, దేవీ, రమేష్, కమల, సక్రు, లాలి తదితరులు పాల్గొన్నారు.

# బర్త్ సర్టిఫికేట్ల కోసం ఇబ్బందులు పడ్డ విద్యార్థులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థులు పదవ తరగతి పై చదువులకు చేరడానికి, పాఠశాలలు మరియు కళాశాలలు బర్త్ సర్టిఫికేట్లు కోరుతున్నారు. నిరక్షరాస్యులైన మరియు మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ దవాఖానలలో పుట్టిన తమ పిల్లల జనన వివరాలు కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి సిబ్బంది తల్లిదండ్రుల అమాయకత్వాన్ని గమనించి, పది పదిహేను ఏండ్ల నాటి జన్మ నమోదు రికార్డులను వెతకడానికి బద్ధకిస్తూ, వారు రోజులు తరబడి హాస్పిటల్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జననాల రేటు పెంచాలని, తల్లిబిడ్డల ఆరోగ్యానికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని చర్యలు తీసుకుంటున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నప్పటికీ, బర్త్ సర్టిఫికెట్ల విషయంలో జనన నమోదు వివరాలను అందించడంలో నిర్లక్ష్యం చూపించబడుతోంది. కొన్ని చోట్ల చేతులు తడపకుండా పని జరగడం లేదని, ప్రజలు రోజుల తరబడి ఆసుపత్రి చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని ఆరోపిస్తున్నారు. రఘుపతి పేట ప్రభుత్వ దవాఖానలో తమ పిల్లల జనన వివరాలు కోసం వచ్చిన తల్లిదండ్రులకు సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో వారు వెనుతిరిగి వెళు_న్నారు. జనన మరియు మరణాల రికార్డులను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై కాటేపాక సురేష్ ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ఎస్సీ వర్గీకరణ అంటే మనకు ఉన్న 15% రిజర్వేషన్లు ఎవరి కులాల జనాభా ఎంత ఉందో అంత శాతం పంచుకోవడం అని కాటేపాక సురేష్ అన్నారు. ఇది సామాజిక న్యాయం అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ ఫలితాలు 75 వసంతాలుగా ఎస్సీ కులంలో ఉన్నటువంటి 59 కులాలకు న్యాయం జరగడం లేదని ఆయన తెలిపారు. 1997లో కృష్ణన్న వర్గీకరణ సాధించినప్పుడు, ఎస్సీ ఉపకులాల దగ్గర ఉన్నటువంటి నోటికాడి కంచాన్ని మాలలు గుంజుకుపోయారని, 2004లో ఏ,బి,సి,డి ఎస్సీ వర్గీకరణ సాధించినప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. 2024 ఆగస్టులో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని తీర్పునిచ్చినప్పటికీ, మళ్లీ నోటికాడి కంచాన్ని గుంజుకుందామని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 30 సంవత్సరాల దశాబ్దాల ఉద్యమానికి, సామాజిక న్యాయానికి మనందరి పాత్ర



కచ్చితంగా ఉండాలని కాటేపాక సురేష్ అన్నారు. రాజకీయంగా బాగా పలుకుబడి ఉన్న, లక్షల కోట్లకు పడగెత్తిన వెంకటస్వామి కుటుంబం నిరంతరం ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. లక్షల వేల కోట్లకు- లక్షల డప్పులకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో యుద్ధం జరగబోతుందని, అందరూ పార్టీ లకు అతీతంగా, సంఘాలకు అతీతంగా డప్పు చేత పట్టుకుని, ఫిబ్రవరి 7న హైదరాబాద్ చేరుకోవాలని కోరుకుంటున్నానని కాటేపాక సురేష్ తెలిపారు. 'నువ్వు సర్పంచ్ ఐన, డాక్టరు ఐన, అడ్వకేట్ అయిన, టీచర్ అయిన, ఇంజనీర్ అయిన, మంత్రైన నువ్వు ఎవరైనా మాకు అనవసరం. నువ్వు మాదిగ అయితే డప్పు పట్టుకుని రా" అని ఆయన పిలుపునిచ్చారు. ఆర్థికంగా ఉన్నవారు, చదువుకున్న విద్యావంతులు, ఉపాధ్యాయులు డప్పు కొనాలని, లేనివారికి డప్పులు కొనిపిచ్చి మీటింగ్ కి తీసుకురావాలని ఆయన సూచించారు. "మనకోసం జరిగే ఉద్యమంలో మనం పాల్గొనాలి" అని కాటేపాక సురేష్ తెలిపారు.

# నో డాక్టర్స్ ఓన్లీ యాక్టర్స్

-ఇ ఎన్ టీ లు సెలవు
-కార్డియాలజిస్ట్ కరువు
-గుండెకు జ్వరం వస్తే గుడికి వెళ్ళవలసిందే
- జిల్లాస్థాయి ఆరోగ్య సేవ లేనప్పుడు జిల్లాలు ఎందుకు?
- కలెక్టర్లకు కనబడదా అధికారులకు వినబడదా




**వనపర్తి, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతతో పేద ప్రజలు రోగాలకు గురైనప్పుడు దేవుడి మీద భారం వేసి, మహబూబ్నగర్ లేదా హైదరాబాదు లాంటి ప్రాంతాలకు కిరాయి వాహనాలలో వెళ్లవలసిందే పేరుకే జిల్లా కేంద్రం, పేరుకే పెద్ద ఆసుపత్రి, అక్కడ చాలామంది డాక్టర్స్ ఉంటారు, కానీ వాళ్ళు నిజమైన డాక్టర్లు కాదు, కొత్తగా ట్రైనింగ్ తీసుకునే డాక్టర్లు,వారు డాక్టర్లు లేక కనబడుతుంటారే తప్ప, నిజమైన వైద్యం చేయరు కేవలం వైద్య సలహాలు ఇచ్చి, సీనియర్ వైద్యులు లేరుఆయన ఇప్పుడు రాడు, మీరు పాలమూరు లేదా హైదరాబాద్ కు వెళ్లాలి అని చీటీ రాశి పంపిస్తారు. వివరాల్లోకెళ్తే వనపర్తి జిల్లా కేంద్రంలో గత నెల క్రితం ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడు చెవి ప్రాబ్లం తో వనపర్తి లోని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి శు క్రవారం వెళ్లి ఓపి లైన్లో నిలబడి పేరు నమోదు చేయించుకునే క్రమంలో ఈఎన్టి స్పెషలిస్ట్ లేడు సెలవులో ఉన్నారని సమాచారం ఇచ్చారు, రేపు రావాలని,ఆ మరునాడు సేమ్ అదే రిపీట్, తను ఇబ్బంది తట్టుకోలేక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం ఉదయం చూయించుకోవడానికి వెళ్ళాడు, అక్కడ పేషెంట్లు తక్కువ ఉండడంతో డాక్టర్ ఈ వారం రాడుఅనిచెప్పారు, తను విధిలేక సోమవారం మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి, వెలితే అక్కడ ఒక జూనియర్ డాక్టర్ ఉన్నాడు తన మేజర్ ప్రాబ్లం గుర్తించలేక అక్కడ ఉండే వైద్యుడు తాను జూనియర్ నని సరైన మందులు ఇవ్వలేదు. అర్ధరాత్రి ఒక ప్రైవేటు ఉద్యోగి వాళ్ళ అమ్మకి హార్ట్ లో చాలా నొప్పిగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే, సరైన రెస్పాండ్ లేదని, మర్నాడు ఉదయమే ఆసుపత్రిలో ఫిర్యాదు చేయగా అసలు ఇక్కడ కార్డియాలజిస్ట్ లేడని మీకు అత్యవసర ఉంటే పాలమూరు లేదా హైదరాబాద్ వెళ్లవలసింది అని డాక్టర్లు సూచించినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తాను లోకల్ గా ఒక చిన్న ఉద్యోగం చేసుకుంటున్నానని తన కు ఎవరు లేరని, జిల్లా కేంద్రంలో ఉంటే ఈ సమస్యలు ఉండవు అనుకున్నాను కానీ, ఇక్కడ ఒక గ్రామీణ ప్రాంతంలో ఉండే సౌకర్యాలు కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషలిస్టుల సంగతి అటు ఉంచితే, ఉన్న వైద్యులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలా భావించినప్పటికీ, ఇన్ పేషెంట్లకు సరైన సౌకర్యాలు లేవని, బాత్రూమ్స్ కానీ, పేషెంట్ల వెంబడి వచ్చిన అటెండర్స్ కు కానీ ప్రాథమిక సౌకర్యాలు కూడా లేనట్లు, ఉన్న బాత్రూములు సరైన మెయింటినెన్స్ లేనట్లు, ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే భయం వేసే విధంగా ఉందని రోగులు చెబుతున్నారు, ఓ కామన్ మ్యాన్ ఫోన్ చేసి తన సమస్యలను అధికారికి వివరించగా మీకు కావలసిన సౌకర్యాలు ఇక్కడ లేవని ఇంత చిన్న పట్టణానికి స్పెషలిస్టులు ఉండరని కావాలంటే హైదరాబాద్ వెళ్లవలసింది అని ఆయన తెలిపారట. గత ప్రభుత్వం గొప్పలకు జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల పైన పన్నుల భారం మోపారు, గ్రామీణ ప్రాంతాలను మున్సిపాలిటీలో చేర్చి, టాక్సీలు కమర్షియల్ ట్యాక్సీలు, దండుకోవడం, జిల్లా కేంద్రాలు జిల్లా ఆఫీసులను చెప్పి, కన్స్ట్రక్షన్లు, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం చేసి,కాంట్రాక్టర్ల పేరుతో కమిషన్లు దండుకోవడం తప్ప, ప్రజల అవసరాలకు అత్యవసరాలకు, సరిపోయిన వైద్యంలేదని, విద్యా విషయానికి వస్తే, ప్రైవేట్ లో కూడా పర్యవేక్షణలో పాలు ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే, ఒకవేళ గ్రామీణ ప్రాంతాల సౌకర్యాలు, కూడా సక్రమంగలేవు అన్నట్లుగా ప్రజల ఆరోపణలు నిజమైతే, జిల్లా ఆఫీసులో జిల్లా కేంద్రాలు, కలెక్టర్ స్థాయి అధికారులు, ఇక్కడ ఉండి కూడా ప్రజలకు న్యాయం చేయకపోతే అసలు ప్రభుత్వ యంత్రాంగము ఉన్నట్టా లేనట్టా అని మేధావులు ప్రశ్నిస్తున్నారు, అభివృద్ధి అంటే విశాలమైన రోడ్లు, పెద్ద పెద్ద షాపింగ్ మాల్లు రప్పించుకోవడమా,? ఉన్న జనాభా కు విద్యా వైద్యం మెరుగుపరచడం అన్నది స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు తాము తీసుకుంటున్న జీతభత్యాలకు తగిన న్యాయం చేయాలని చేస్తారని వనపర్తి సాధారణ ప్రజానీకం కోరుకుంటుంది.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడుపరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, ఫిబ్రవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి జాతరకు



**గంగాపురం, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గంగాపురంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి జాతరను చిన్న తిరుతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోకుల్, ఈఓ దీప్తి, కమిటీ సభ్యులు జనార్ధనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పెద్ద తిరు (పెద్ద రథం) నిర్వహణ రేపు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ జాతరకు ఇంచుమించు లక్షకు పైగా భక్తులు వస్తారని, వారికి కావాల్సిన సదుపాయాలను అందుబాటులో ఉంచామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. చావ్లా పందిర్లు, నీటి వసతి మరియు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించారు.

# వేణుగోపాలస్వామి ముఖద్వారం ప్రారంభం





**కద్తాల్, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కద్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వారాన్నీ యాట పార్వతమ్మ, జంగయ్య, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత నర్సింహా ముదిరాజ్, ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, బీక్యా నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అర్కోటం బాల్ రాజ్, మాజీ సర్పంచి సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, నాయకులు చేగూరి వెంకటేష్, శేషుగారి నారాయణ, విలేకరి రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, నర్సింహా గౌడ్, చెన్నయ్య, చంద్రయ్య, సురేష్, లింగం, గణేష్, యాదగిరి, ఆనంద్, జనార్దన్ గౌడ్, పర్వతాలు, శివ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి జిల్లా అధ్యక్షుడిగా నారాయణ



**వనపర్తి, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షునిగా ప్రస్తుతం అధ్యక్షునిగా కొనసాగుతున్న డినారాయణ ను పార్టీ అధిష్టానం మరోసారి నియమించింది.

సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు వెల్లడించారు.గత సంవత్సర కాలంగా రాష్ట్ర పార్టీ లక్ష్యాన్ని కనుగుణంగా పార్టీ ప్రాథమిక సభ్యత్వం చేయించడంలో వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే మొదటి పది స్థానాల్లో ఒకటిగా నిలిచిందని, నూతనంగా బూత్ కమిటీలు మండల కమిటీలు జిల్లా కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ నియామకాలను మండల జిల్లా రాష్ట్ర స్థాయి నాయకుల సమన్వయంతో ఏకాభిప్రాయం ద్వారా పూర్తిచేసుకుని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఇతర నాయకుల ఆధ్వర్యంలో వారి ఆశీర్వాదంతో డి నారాయణ రెండవ సారి తిరిగి నియామకమయ్యారనీ తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పెద్దిరాజు జిల్లా అధ్యక్షులుగా నియామకమైన డి నారాయణ ను సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ కౌన్సిలర్ అలివేలు, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, కేశవాచారి , రాము తదితరులుఉన్నారు.

# ఘనంగా సరస్వతీ దేవి హెూమం



**వనపర్తి, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవి హెూమాన్ని వల్లభనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ యందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ తిరుమల్,పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో, మన దేశ సంస్కృతి ఉట్టిపడే విధంగా కనబడ్డారు పూజారులు, వసంత పంచమి విశిష్టతను జరుపుకున్న విధానమును తెలియజేశారు.

# అవోపా ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

**వనపర్తి, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వసంత పంచమి సందర్భంగా వనపర్తి ఆవోప ఆధ్వర్యంలో స్థానిక బాలుర జూనియర్ కళాశాల నందు గల సరస్వతీ మాత విగ్రహానికి అభిషేకం, అలంకరణ ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కలకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగమణి యాదగిరి ఆర్యవైశ్య రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ సర్వసతి తల్లి పుట్టిన రోజు సందర్భంగా శిశువులకు అక్షరాభ్యాసం చేయిస్తే వారు ప్రజ్ఞావంతులవుతారని ఎంతోకాలంగా విశ్వసిస్తున్నాము, ప్రతి విషయానికి జ్ఞానం మూలం, కావున విద్యను ప్రారంభించే రోజు మంచి రోజు కావాలని, ఈరోజు విద్యను ప్రారంభించిన వారు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధిస్తారని విశ్వాసం హిందువుల్లో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లగిశెట్టి రవికుమార్ కోశాధికారి సంబు వెంకటరమణ జిల్లా అవొపా సెక్రెటరీ లగిశెట్టిశ్రీనివాసులు జిల్లా అవొపా మహిళా విభాగం అధ్యక్షురాలు లగిశెట్టి శైలజ పోలిశెట్టి మురళి రత్నకుమార్ సంతోష్ సురేష్ అరుణ్ పూజ స్టోర్స్ శ్రీధర్ వాసు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.




# మంచి నీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే**

**షాద్ నగర్, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎక్కడైనా సారి పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. భైరంపల్లి గ్రిడ్ సెగ్మెంట్ లో వాటర్ సప్లై పుంపులు పదే పదే రిపేర్ అవుతున్న నేపథ్యంలో 19 గ్రామాలకు నీళ్లు సరఫరా లో తలెత్తుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఆ సమస్య పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఎక్లాస్ ఖన్ పేట్ గ్రామ పరిధిలో గల వడ్డే వాడ కు అతి త్వరలో పైప్ లైన్ వేయటానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే, ఏ ఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇంట్ర) నాగేశ్వర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్,అబ్దుల్ బారి,అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**యాచారం,ఫిబ్రవరి 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
-ప్రజల మధ్య ఐకమత్యానికి కాలనీలు ఎంతో ఉపయోగపడుతాయి.కుటుంబాల మధ్య స్నేహం, మమతానుబంధాలు పెంపొందించడంలో కాలనీలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. కాలనీలు ఆహ్లాదకరంగా ఉండాలన్నా,అభివృద్ధి చెందాలన్నా,సమస్యలు సత్వరమే పరిష్కారం కావాలన్నా కాలనీకి కమిటీ అనేది ఎంతో అవసరం. ఇందులో భాగంగా యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ కాలనీలో ఆదివారం నూతన కమిటీ వేయడం జరిగింది. ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడిగా కానమోని నరసింహ, ఉపాధ్యక్షులుగా దూసరి శివకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారింగ శంకర్, కార్యదర్శిగా ఉత్తర పల్లి మహేష్, కోశాధికారిగా శేఖర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీకి కాలనీవాసులు శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు కానమోని నరసింహ,దూసరి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు.కాలనీలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ సమస్యలను పరిష్కారిస్తామని తెలిపారు.మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా ఇందిరమ్మ కాలనీని తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ఇందుకు కాలనీలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.తమ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులందరికీ ఈ సందర్భంగా నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీపై కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఒక్కటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఈ నెల 10న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లల ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10న జిల్లా వ్యాప్తంగా అన్ని వసతిగృహాలు, విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, కిశోర బాలబాలికలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఒక్కటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కల్పించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియచేయాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆ రోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలకు మాత్రలు వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతోపాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు మరియు ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# వసంత పంచమి.. ఆలయాల్లో పిల్లలకు అక్షరాభ్యాసం..



**యాచారం,ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్**
వసంత పంచమి అంటే అక్షరా భ్యాసమే గుర్తుకువస్తుంది. పిల్లలు ఈ రోజున చదువు మొదలుపెడితే వారు విద్యలో బాగా రాణిస్తారని నమ్మకం. నందివనపర్తి శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయం, శ్రీ శ్యామలా నవరాత్రులు - 2025 లో భాగంగా పవిత్ర వసంతపంచమి ని పురస్కరించుకొని పూజ్యశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ కరకమలముచే పూర్వ రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ, జిల్లాల నుండి సుమారు 450 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం. 10వ తరగతి విద్యార్థులచే శ్రీ మహా సరస్వతి హెూమం నిర్వహించారు .చిన్నారుల శ్రేయస్సు కోసం సంకల్ప భవన్ పైన స్వామీజీ కరకమలములచే సంకల్ప ధ్వజావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్ , రాఘవేంద్ర శర్మ, జలంధర్, నిఖిల్, శివ కుమార్, వెంకట్ రెడ్డి, రామనాథం, గణేష్, మాతృమండలి సభ్యులు రుద్రమ్మ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి విద్యార్థులు



**యాచారం,ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఊహించని రీతిలో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితురాళ్ళ కుటుంబాలకి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి జంగమ్మ,సునీత కుటుంబానికి సరైన సమయంలో సహాయం అందించిన తోటి విద్యార్థి మిత్రులు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ తమ తోటి స్నేహితురాలి భర్త మరణించడం వల్ల కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడ్డ విషయాన్ని తెలుసుకున్న మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్ సి 2008 -2009 బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉండే తమ స్నేహితురాలిని ఎలాగైనా సహాయ పడాలని ఉద్దేశంతో తల కొంత వేసుకొని ఒక్కొకరికి 20000 రూపాయల చొప్పున ఇద్దరికీ కలిపి మొత్తం 40000 రూపాయలను సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో 2008-2009 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ఽ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## ప్రజావాణి కార్యక్రమంలో 62 ఫిర్యాదులు

**– తక్షణ పరిష్కారానికి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ నుంచి 44, ఇతర శాఖల నుంచి 18 మొత్తం 62 దరఖాస్తులు అందాయి. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మరియు సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని కొట్రా తండాలో నివాసం ఉంటున్న కేతవత్ అంజ్య నాయక్ మరణించారు. వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎడ్మ సత్యం వెంట పీఏసీఎస్ డైరెక్టర్ రాము నాయక్, నిశాంత్, హన్మంత్, పాండు, రాజేందర్, సోమ్లా, సక్కు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారీకెట్లు బహుకరించిన డాక్టర్ చందులాల్ రాథోడ్ డాక్టర్ విజయలక్ష్మి




**షాద్ నగర్, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అందరు పాటుపడాలని కోరారు షాద్ నగర్ కు చెందిన ప్రముఖ కార్డియాలాజిస్ట్ డాక్టర్ చందులాల్ రాథోడ్. ఈ సందర్భంగా నవాబ్ పేట మండలం కొల్లూరు గ్రామానికి ఆరు భారీకెట్లు బహుకరించారు. దీనికి గ్రామ పెద్దలు హార్శ్యం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దల కోరిక మేరకు ఇంకా పది భారీకెట్లు అందిస్తానని హామీ ఇచ్చారు.రోడ్డు ప్రమాదాలు కాకుండా ఇవి ఎంతగానో ఉపయోగ పడుతాయిని తెలిపారు. వీరితో పాటు వారి సతీమణి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఉన్నారు.

# కనుల పండువగా వెంకన్న కల్యాణం





**ఆమనగల్లు, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో వెలసిన అతి పురాతనమైన ఆలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం సోమవారం వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పించి, మేళ తాళాలు బాజా భజంత్రీలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కల్యాణాన్ని తిలకించారు. ఆలయానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. కళ్యాణోత్సవానికి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం జాతర పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పీసీబీ సభ్యుడు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు మాధవి, మేనేజింగ్ ట్రస్టీ కోట్ల జగన్ సంధ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావు భవాని, పాలమూరు నెహ్రు బాబు వాసవి, కేశరాములు స్వరూప, రామస్వామి, భాస్కర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో చెప్పుకోవడానికి ఏముంది..?

**–షాద్ నగర్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్**



**షాద్ నగర్, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్** : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన కేటాయింపులు చెప్పుకోవడానికి ఏమీ లేదని బడ్జెట్ ను చూసి రాజకీయ పక్షాలతో పాటు తెలంగాణ ప్రజలు పెదవి విరుస్తున్నారని ఒక జిల్లాకు.. ఒక పథకంలో కూడా తెలంగాణకు ప్రాధాన్యం దక్కలేదు. ఒకవిధంగా చెప్పాలంటే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పేరు అనేదే వినిపించలేదని షాద్ నగర్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ మండిపడ్డారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ.. అంతగా తెలంగాణపై కేంద్ర వివక్ష కొనసాగిందనీ గతంలో సీఎం కేసీఆర్ కూడా ఇదే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా అదే ధోరణి కొనసాగుతోందని పేర్కొన్నారు. తాజాగా కూడా అదే పరిస్థితి ఎదురైందని ఏ విషయంలోనూ బడ్జెట్ లో తెలంగాణ పేరు ప్రస్తావనకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు అపారంగా నిధులు.. ప్రాజెక్టులు లభించగా తెలంగాణ అనే పేరు కనుమరుగైందన్నారు. ఈ అంశంపై రాజకీయ పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తుండగా.. ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా బడ్జెట్ లో తెలంగాణకు దక్కిన ఫలితాలు ఏమిటో కూడా చెప్పుకోలేని పరిస్థితి.. ఆయన ఏవేవో లెక్కలు తీసి చివరకు రూ.పది వేల కోట్ల కేటాయింపులు చేసినట్లు కవరింగ్ చేశారన్నారు. కానీ ఆయన చెప్పిన లెక్కలన్నీ యథావిధిగా రాష్ట్రానికి దక్కాల్సిందే అన్నారు. ఆయన చెప్పిన లెక్కలు న్యాయపరంగా తెలంగాణకు రావాల్సినవి మినహా ప్రత్యేకంగా కేటాయించినవి కావన్నారు. ఇక కేంద్ర బడ్జెట్ పై తెలంగాణ నుంచి ఉన్న మరో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నామమాత్రం కూడా స్పందించలేదని రాష్ట్రం నుంచి ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి కాకుండా వారి పార్లమెంట్ నియోజకవర్గానికి కూడా కేటాయింపులు చేసుకోలేదన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో 8 మంది ఎంపీలు కూడా వారి నియోజకవర్గాలకు కూడా నిధులు మంజూరు చేయించుకోలేదనీ బడ్జెట్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోదీతో 'పెద్దన్న'గా చెప్పుకుంటూ సన్నిహితంగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సాధించినది ఏమిటని ఒగ్గు కిషోర్ ప్రశ్నిస్తున్నారు..

## షాద్ నగర్ వినాయక గంజ్ మర్చంట్ అసోసియేషన్ 13వ గణేష్ మందిరము వార్షికోత్సవ వేడుకలు

**–గణేష్ మండపం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**–భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు**




**షాద్ నగర్, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని వినాయక గంజ్ లోపల గణేష్ టెంపుల్ 13వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా పూజ వేడుకలు జరిగాయి ఉదయం నుంచే గణేష్ మహారాజుకు అర్చనలు అభిషేకాలు జరిగాయి మధ్యానం కాగడా హారతి బారి ఎత్తున భక్తుల సమక్షంలో జరిగింది గత 13 సంవత్సరాల మాదిరిగానే ఈ వసంత పంచమి రోజున మర్చంట్ అసోసియేష్ ద్వారా అన్నదానం జరిగినది ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మాజీ అధ్యక్షులు భగవాన్ దాస్ మాలానీ అధ్యక్షులు శంకర్ లాల్ లాహోటి చగన్ మాలాని గజానంద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తాడి శెట్టి ప్రకాష్ మహావీర్ భరత్ మలగారి సత్యనారాయణ సుదీప్ దంపదులు పోకల శ్రీశైలం మహిళలు భక్తులు ఆలయ అర్చకులు రాజన్ శుక్లా భక్తులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో అఖిల భారత యాదవ మహాసభ



**గుడిపల్లి, ఫిబ్రవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : పి.ఏ.పల్లి (గుడిపల్లి) మండలంలో ఈ రోజు జరిగిన యాదవ ముఖ్య నాయకుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్గొండ జిల్లాలో యాదవ సోదరులు ఐక్యంగా ఉండి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలను మెజారిటీగా సాధించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. సమావేశానికి మండల సీనియర్ నాయకుడు వీరమోని యల్లయ్య యాదవ్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీనియర్ నాయకులు సోమనబోయిన సుధాకర్ యాదవ్, జంగిటి నర్సింహ యాదవ్, యాదవ సంఘం దేవరకొండ డివిజన్ ఉద్యోగసంఘం అధ్యక్షుడు కట్టేమోని శ్రీనివాసయాదవ్, జెట్టమోని బక్కయ్య యాదవ్ మరియు ఇతర మండల యాదవ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేథలో రాణించేలా ఏఐ వర్సిటీ

**-ఏఐ అంటే హైదరాబాద్ స్ఫురించేలా చేస్తాం**
**-ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు

# ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

**-ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్, సిసిఓడియాలపై విమర్శలు**
**-డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న అమిత్ షా**



**న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలుగత పది సంవత్సరాల్లో పురోగమించాయని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సాకులు చూపుతో కేంద్రంతో పోరాడిన కారణంగా ఢిల్లీ వెనుకబడిందని భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జంగ్‌పురాలో ఒక బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఆయన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను 'బడే మియాం, ఛోటే మియాం' అని పేర్కొన్నారు. వారిద్దరు ఢిల్లీని 'లూటీ చేశారు' అని ఆయన ఆరోపించారు. 'డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు గడచిన పది సంవత్సరాల్లో ప్రగతి సాధించాయి. ఢిల్లీ వెనుకబడింది. వారు సాకులు చెబుతూ, ఏడుపుగొట్టు పిల్ల వలె కేంద్రంతో పోరాడసాగారు' అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి పేర్కొన్నారు. జంగ్‌పురా అసెంబ్లీ సీటు నుంచి బిజెపి అభ్యర్థి తార్విందర్ సింగ్ మార్వాహ్‌పై పోటీ చేస్తున్న సిసోడియాపై అమిత్ షా సరికొత్త విమర్శనాస్త్రాలు సంధిస్తూ, మద్యం కుంభకోణం సందర్భంగా జైలుకు వెళ్లిన దేశంలో ఏకైక విద్యా శాఖ మంత్రి ఆయనే అని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు అబద్ధాలు చెప్పారని, వారికి ఆయన చెత్త, విషపు నీరు, అవినీతి మాత్రమే ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. 'బడే మియాం, ఛోటే మియాం తప్పుడు వాగ్దానాలు చేసిన తరువాత ఢిల్లీని దోచుకున్నారు. వారిద్దరు ఎన్నికల్లో ఓడిపోబో తున్నారు' అని ఆయన అన్నారు. ఢిల్లీని ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దగల ఏకైక పార్టీ బిజెపి అని అమిత్ షా చెప్పార. యమునలో స్నానం చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయినందుకు కూడా కేజ్రీవాల్‌ను ఆయన దుయ్యబట్టారు. 'కేజ్రీవాల్ నదిలో స్నానం చేయలేదు, దానితో బిజెపి కార్యకర్తలు ఆయన కటౌట్‌ను నదిలో ముంచారు. నదిలో కాలుష్యం వల్ల కటౌట్ చాలా దెబ్బ తిన్నదని వారు గ్రహించి దానిని ఎయిమ్స్‌లో చేర్పించవలసి వచ్చింది' అని షా వ్యంగ్యోక్తి విసిరారు. యమున నది తీరాన్ని మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేస్తామని, ఢిల్లీ వాసులకు ఆయుష్మాన్ పథకం కింద ఉచిత ఆరోగ్యసేవలు అందిస్తామని బిజెపి అగ్ర నేత వాగ్దానంచేశారు. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి ముందు ఇల్లు, కారు లేదా భద్రత వంటి అధికారపూర్వక సదుపాయాలు వినియోగించుకోబోనని వాగ్దానం చేశారని ప్రజలకు ఆయన గుర్తు చేశారు, కానీ, 'ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన కారు, భద్రత, బంగళా ఉపయోగించుకున్నారు, ఒక బంగళాతో సంతృప్తి చెందక ఆయన నాలుగింటిని కూలగొట్టి, డిజైనర్ పాలరాయి, రిమోట్ కంట్రోల్డ్ కర్టన్లు. మోషన్ సెన్సర్ లైట్లు, బంగారు కమోడ్, రూ. 50 కోట్లు ఖరీదు చేసే తివాచీ, రూ. 15 కోట్లు విలువ చేసే వాటర్ ప్యూరిఫయర్, రూ. 15 లక్షలు విలువ చేసే రి÷-లకైనింగ్ సోఫాతో 50 వేల చదరపు గజాల్లో 'అద్దాల మేడ' కట్టించుకున్నారు' అని షా ఆరోపించారు. సిసోడియాపై అమిత్ షా విరుచుకుపడుతూ, ఆ ఆప్ నేత విద్యను అలక్ష్యం చేశారని, దానికి బదులు ఢిల్లీలో ప్రతి మూల, మతపరమైన ప్రదేశాల సమీపాన కూడా మద్యం దుకాణాలు తెరిచారని ఆరోపించారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

**5న ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు**




**న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది. పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది. చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెళ్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## సోలార్ సైకిల్ ఆవిష్కరించిన తొమ్మిదవ తరగతి విద్యార్థి గగన్ చంద్ర

**బల్మూర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బల్మూరు మండల పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి గగన్ చంద్ర సోలార్ సైకిల్ తయారు చేసి రికార్డు సాధించాడు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గగన్ చంద్రను అభినందించారు. "చిన్నతనంలో మూడు విధాలుగా పని చేసే విధంగా సైకిల్ రూపొందించి నూతన ఆవిష్కరణ చేసిన గగన్ భవిష్యత్తులో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన అన్నారు. విధ్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడం మరియు తదుపరి పాఠశాలలు, విద్యా సంస్థలు ఈ తరహా ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు.

## జిల్లా కబడ్డీ సెకరేటరీ యాదయ్యని సస్పెండ్ చేయాలని పిడిఎస్యూ డిమాండ్




**వెల్దండ, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్, కబడ్డీ సీనియర్ సెలక్షన్ పై తీవ్ర విమర్శలు చేశారు. జనవరి 5న కల్వకుర్తి స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ సీనియర్ సెలక్షన్‌లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలక్షన్‌కు రాని వారిని మరియు క్యాంపుకు హాజరుకాని వారిని జట్టులో చేర్చడం సరైనది కాదని అన్నారు. అదిలాబాద్‌లో ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరుగుతుండగా, జిల్లా టీంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అలా జరగకపోతే జిల్లా టీంను అడ్డుకుంటామని సంతోష్ తెలిపారు. కబడ్డీ జిల్లా సెక్రెటరీ యాదయ్య పట్ల అనేక ఆరోపణలు వచ్చాయని, గతంలో కూడా క్రీడాకారులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. మాచర్ల హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించాలని సంతోష్ డిమాండ్ చేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో, పిడిఎస్యూఎసుఎం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు తిరుపతి కతా ల్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల నాణ్యత, నకిలీ విత్తనాల అమ్మకాల నివారణపై వ్యవసాయ కమిషన్ సమావేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ పట్టణ పరిధిలోని బి.ఆర్.కె.ఆర్ భవన్ లో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో విత్తనాల నాణ్యత, సరఫరా మరియు లభ్యత, నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టడానికి చర్యలు మరియు ధర నియంత్రణ వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, భవాని రెడ్డి, రామిరెడ్డి, గోపాల్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొన్నారు. అలాగే, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య, అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ అధికారులు, నిపుణులు పాల్గొన్నారు. సమావేశంలో విత్తనాల నాణ్యతను మెరుగుపరచడానికి, నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టడానికి, మరియు ధర నియంత్రణపై చర్చలు జరిగాయి.

## నాగర్ కర్నూల్ లో బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నిరసన



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: బీజేపీ కేంద్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ, నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిరసన ప్రదర్శన నిర్వహించారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం" అని అన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం లోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ఎస్యుఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## యమహా బైక్‌లపై సూపర్ ఆఫర్లు.. ఆ రెండు మోడళ్లపై భారీ తగ్గింపు



ప్రీమియం బైక్ సెగ్మెంట్ లో తమ పరిధిని పెంచుకునేందుకు యమహా మోటార్ ఇండియా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే ఆర్ 3, ఎంటీ -03 బైక్ లను విడుదల చేసింది. అయితే కస్టమర్లను ఆకట్టుకునేందుకు ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రకారం యమహా ఆర్ 3 రూ. 3.60 లక్షలు, యమహా ఎంటీ 3 రూ. 3.50 లక్షలు (ఎక్స్ షోరూమ్) కు అందుబాటులోకి వచ్చాయి. ఈ రెండు మోటారు సైకిళ్లు 321 సీసీ ట్విన్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ తో అందుబాటులోకి వచ్చాయి. ఇంజిన్ నుంచి 41 హెచ్ పీ పవర్, 29.5 ఎన్ ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. అలాగే సిక్స్ స్పీడ్ గేర్ బాక్స్ అమర్చారు. ఆర్ 3 బైక్ ఐకాన్ బ్ల్యూ, యమహా బ్లాక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. ఎంటీ 03 బైక్ మాత్రం మిడ్ నైట్ సియాన్, మిడ్ నైట్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తోంది.యమహా నుంచి విడుదలయ్యే ద్విచక్ర వాహనాలంటే యువతకు చాలా ఇష్టం. వారికి అవసరమైన బైక్ లను తయారు చేయడానికి కంపెనీ ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. దానిలో భాగంగా గతేడాది యమహా ఆర్ 3, ఎంటీ -03 బైక్ లను మార్కెట్ లోకి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇవి రైడింగ్ చేయడానికి బాగున్నప్పటికీ, అద్భుతమైన లుక్కింగ్ ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆదరణ పొందలేదు. డీలర్ల వద్ద ఇంకా పెద్ద మొత్తంలో అమ్ముడు పోని ఇన్వెంటరీ ఉండిపోయింది. దీంతో వినియోగదారులను ఆకర్షించడానికి తాజాగా తగ్గింపు ధరలు ప్రకటించింది. యమహా ఆర్ 3, ఎంటీ 03 పేరుగల రెండు మోటారు సైకిళ్లు చాలా అద్భుతమైన పనితీరుతో ఆకట్టుకుంటున్నాయి. బలమైన టాప్ ఎండ్ ఇంజిన్, మంచి డిజైన్ తో మార్కెట్ లోకి అందుబాటులోకి వచ్చాయి. అయితే ధర ఎక్కువగా ఉండడంతో పూర్తిస్థాయిలో ఆదరణకు నోచుకోలేదు. ఇప్పుడు కొత్తగా తగ్గించిన ధరలతో కొనుగోళ్లు పెరుగుతాయని ఆశిస్తున్నారు. యమహా ఆర్ 3 మోటారు సైకిల్ ధరను తగ్గించడంతో ప్రస్తుతం కవాసాకి నింజా 300కి దగ్గరలో ఉంది. అలాగే అప్రిలియా ఆర్ 457 బైక్ కంటే రూ. 40 వేలు తక్కువ ధరకు చేరింది. ఇక యమహా ఎంటీ 03 బైక్ కు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

## డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

### ట్రంప్ బెదిరింపులు..

ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత



బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.

### ఇతర దేశాల కరెన్సీలు కూడా..

ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి USD 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.

### ఈ సుంకాల విషయంలో..

ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శాంతించిన బంగారం.. గోల్డ్ ధర ఎంతో తెలుసా ??

కొనుగోళ్లు పెరగడం, అంతర్జాతీయ పరిణామాలు, అమెరికా ఎన్నికలు, ట్రంప్ విజయం వంటి చాలా కారణాలు ఇప్పుడు బంగారం ధరలు పెరిగేందుకు కారణమవుతున్నాయి. సరికొత్త రికార్డ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాద్‌లో తులం బంగారం ఎంత పలుకుతుందో తెలుసుకుందాం. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో రోజూ స్థిరంగా ఉన్నాయి. 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములు రూ. 77,450 వద్ద ట్రేడవుతోంది. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84 వేల 490 వద్దే



కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ గోల్డ్ రేటు రూ. 77, 440లు, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84,480గా ఉంది. కేంద్ర బడ్జెట్ తర్వాత బంగారం ధరలు దిగవస్తాయని అంతా అంచనా వేసినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోడవంతో బంగారం ధరల్లో ఏ మార్పు కనిపించలేదని చెప్పవచ్చు. బంగారంతో పాటుగా వెండి రేట్లు సైతం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో వెండి రేటు వరుసగా మూడో రోజూ స్థిరంగానే ఉంది. ప్రస్తుతం కిలో వెండి రేటు రూ. 1,07,000 వద్ద ట్రేడవుతోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేనా?

**-మెడికల్ స్కాన్ కోసం బెంగళూరుకు బుమ్రా**

భారత ప్రముఖ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనడంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన 5వ టెస్టులో గాయపడిన బుమ్రా అప్పటి నుండి జాతీయ జట్టు తరపున ఏ మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో కూడా అతను అందుబాటులో లేడు. బీసీసీఐ వైద్య బృందం అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధంగా ఉంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రాహుల్ లాంటి భారత సీనియర్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో పాల్గొని తమ ఆటను మెరుగుపర్చుకున్నారు. మహ్మద్ షమీ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే బుమ్రా విషయంపై ఇంకా స్పష్టత లేదు. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, బుమ్రా తన వెన్నునొప్పికి సంబంధించి తాజా స్కాన్ కోసం బెంగళూరుకు వెళ్లాడు. ఈ స్కాన్ రిపోర్ట్ ఆధారంగా వైద్య బృందం, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నివేదికను అందించనుంది. ఆ నివేదిక ఆధారంగా బుమ్రా తిరిగి పోటీ క్రికెట్ ఆడగలడా అనే



విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడంలేదని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా ఫిబ్రవరి ప్రారంభంలో వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్సు పొందిన తర్వాత, వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌కు తిరిగి రావచ్చని సూచించారు. "బుమ్రా ప్రస్తుతం ఐదు వారాల విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని మెరుగుదలపై ఆధారపడి, ఫిబ్రవరిలో మరింత సమాచారం తెలుస్తుంది. బీసీసీఐ ఫిజియో నుండి అప్‌డేట్ రాగానే, అతని మళ్లీ క్రికెట్‌కు తిరిగి వచ్చే అవకాశంపై స్పష్టత వస్తుంది," అని అగార్కర్ వివరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా పూర్తిగా కోలుకోవాలని భారత జట్టు కోరుకుంటోంది. అతని గాయం పూర్తిగా నయం అయితేనే, అతను పెద్ద టోర్నమెంట్‌లో ఆడే అవకాశముంటుంది. బుమ్రా ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే వరకు అతని ఛాంపియన్స్ ట్రోఫీ పాల్గొనడం అనిశ్చితంగానే ఉంది. భారత జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ వైద్య బృందం బుమ్రా ఫిట్‌నెస్‌పై నిరంతరం నజరుపెడుతోంది. గతంలో గాయాల కారణంగా కొన్ని ప్రధాన టోర్నమెంట్లకు దూరమైన అనుభవం ఉన్న బుమ్రా, ఈసారి పూర్తిగా కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధంగా ఉండాలని జట్టు కోరుకుంటోంది. అతని లేకపోవడం భారత బౌలింగ్ విభాగానికి దెబ్బతీసే అవకాశం ఉన్నందున, సెలక్షన్ కమిటీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. బుమ్రా పూర్తిగా కోలుకుని తిరిగి జట్టులో చేరితే, భారత బౌలింగ్ దళం మరింత బలంగా ఉండే అవకాశముంది.

## మహిళ జట్టుకు భారీ నజరానా

**రూ.5 కోట్ల రివార్డ్ ప్రకటించిన బీసీసీఐ**

మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. జట్టు సభ్యులతో పాటు సహాయ సిబ్బందికి కలిపి రూ. 5 కోట్లు అందజేయనున్నట్లు వెల్లడించింది. అండర్-19 మహిళల ప్రపంచకప్ సాధించినందుకు అభినందనలు తెలిపింది. మలేషియాలో జరిగిన అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్?లో సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో టీమ్?ఇండియా ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు



విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. టీమ్ఇండియా బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమ్ఇండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష (44 పరుగులుబీ 33 బంతుల్లో: 8%ఇ%4) స్వల్ప ఛేదనలో అదరగొట్టింది. సనికె చక్లె (26 పరుగులు) రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. ఇక ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ భారత్ నెగ్గింది. ఈ టోర్నీలో తెలుగమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. ఇప్పటికే టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించింది. అటు ఛేదనను కూడా దూకుడుగా ఆరంభించింది. ఈ మ్యాచ్?లో పరుగులు చేసింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. తెలుగు క్రికెటర్ గొంగడి త్రిష టోర్నీ ఆసాంతం బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది.

# స్పోర్ట్స్

## సంజూ శాంసన్‌కు తీవ్ర గాయం

**నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు**



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్‌కు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ ఇండెక్స్ ఫింగర్ విరిగినట్లు సమాచారం. జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్ సంజూ గ్లోవ్స్‌కు బలంగా తాకడంతో చూపుడు వేలు విరిగినట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఈ గాయం కారణంగా అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు సంజూ శాంసన్ దూరం కానున్నాడు. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సంజూ శాంసన్.. తన స్వస్థలం తిరవనంతపురం వెళ్లాడు. త్వరలోనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరి రిహాబిలిటేషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత సంజూ మళ్లీ ఆటను మొదలు పెట్టనున్నాడు. 'సంజూ శాంసన్ కుడి చేతి చూపుడు వేలు విరిగింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతనికి ఐదు నుంచి 6 వారాల సమయం పట్టనుంది. కాబట్టి అతను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలు లేవు. జమ్మూ కశ్మీర్, కేరళ మధ్య ఫిబ్రవరి 8-12 మధ్య పుణె వేదికగా జరగనుంది. ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే ఛాన్స్ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లోనూ పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆఖరి టీ20లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో జోఫ్రా ఆర్చర్ వేసిన మూడో బంతినే సంజూ శాంసన్ గ్లోవ్స్‌కి బలంగా తాకింది. అయితే సంజూ శాంసన్ గాయంపై ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సంజూ శాంసన్ సైతం స్పందించలేదు. రాజస్థాన్ రాయల్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంజూ శాంసన్ దూరమవ్వడం ఆ జట్టుకు తీరని లోటే. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఆ సమయంలోపు అతను కోలుకుంటాడని సంజూ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు